క్లుప్తంగా

కిక్ బాక్సింగ్‌లో విద్యార్థినుల ప్రతిభ



అర్షిత, రేవతిలను అభినందిస్తున్న మధుకుమార్

సీతంపేట: ఇటీవల సిమ్లాలో నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ పోటీల్లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాలలో బీఏ చదువుతున్న విద్యార్థిని బి.అర్షిత 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించి, అంతర్జాతీయ క్యాంప్‌కు ఎంపికైంది. మరో విద్యార్థిని డి.రేవతి 50 కిలోల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం వీరిని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.మధుకుమార్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జి.ఎస్.కె.చక్రవర్తి, డి.దీపక్‌చౌదరి, కె.సోమేశ్వరరెడ్డి, వ్యాయామ విభాగాధిపతి వై.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



కె.కె.రాజును సత్కరిస్తున్న జి.వి. రమణి

సీతమ్మధార: జీవీఎంసీ 24, 14, 25 వార్డులకు సంబంధించి మండల అధ్యక్షురాలిగా నక్కవానిపాలేనికి చెందిన మాజీ కార్పొరేటర్ జి.వి. రమణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం బాలయ్యశాస్త్రి లేఅవుట్ లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నెడ్‌క్యాప్ చైర్మన్, ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజును ఆమె శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో కె.కె. రాజు గెలుపునకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జి.వి.రమణిని ఆయన అభినందించారు.

రోల్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపిక రేపు

మురళీనగర్: రాష్ట్ర స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో ఈ నెల 8వ తేదీ ఆదివారం రోల్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు విశాఖ రోల్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి తోట లలిత ప్రియ, కోచ్ సంతోష్ కుమార్ తెలిపారు. అండర్–14,17, అండర్–19 విభాగాల్లో రోల్ బాల్ సెలక్షన్ ట్రైల్స్ నిర్వహిస్తామని, అర్హత కలిగిన క్రీడాకారులు ఆ రోజు ఉదయం 8గంటలకు వైశాఖి స్పోర్ట్స్ పార్కు స్కేటింగ్ రింక్ వద్ద హాజరు కావాలని కోరారు. వివరాలకు 99121 08425 నంబర్‌లలో సంప్రదించాలన్నారు.

సీసీ కెమెరాలతో రక్షణ



అపార్ట్‌మెంట్ వాసులకు అవగాహన కల్పిస్తున్న సీఐ విజయకుమార్

సీతమ్మధార: ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి కాలనీలోని మణికంఠ రెసిడెన్సీలో శుక్రవారం నివాసులకు సీసీ కెమెరాలపై సీఐ ఎస్.విజయకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే రక్షణగా ఉంటుందని సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే తక్షణం సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. నగదు, బంగారం బ్యాంక్ లాకర్‌లో భద్రపరచుకోవాలన్నారు. అపార్ట్‌మెంట్లలో రిజిస్టర్ బుక్ ఏర్పాటు చేసుకొని వచ్చి పోయే వారి వివరాలు నమోదు చేయాలని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, అపార్ట్‌మెంట్ వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి భరోసా



కుటుంబ సభ్యుల సాయంతో వైద్య శిబిరానికి వచ్చిన అక్కయ్యపాలేనికి చెందిన వృద్ధురాలు కాండ్రేగుల సావిత్రి



వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు



కేస్ షీట్ అందజేస్తున్న కె.కె.రాజు



రక్త పరీక్షలు చేస్తున్న టెక్నీషియన్

- నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు
- 'ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరానికి విశేష స్పందన

సీతంపేట: ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 26వ వార్డు అక్కయ్యపాలెం ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యుత్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 12 సచివాలయాల పరిధిలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఉచితంగా వైద్య సేవలు, మందులు పొందారు. ముఖ్య అతిథిగా కె.కె.రాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా నాడు–నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రులను అత్యాధునికంగా అభివృద్ధి చేశారని, కొత్తగా మరిన్ని ఆరోగ్య కేంద్రాలను నిర్మించి వైద్య సేవలు ప్రజలను అందుబాటులోకి తెచ్చారన్నారు. 3,400 రకాల వ్యాధులను ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తెచ్చి రూ.వెయ్యి నుంచి రూ.10 లక్షల వరకు విలువైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం అనుక్షణం శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట ప్రజలంతా ఉండాలని కోరారు. వైద్య శిబిరంలోని ప్రతి స్టాల్‌ను, ఆరోగ్య పరీక్షలను ఆయన పరిశీలించారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వైద్య శిబిరంలో పురుషులు, మహిళలు, పిల్లలు కలిపి మొత్తం 1,214 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఏఎంవోహెచ్ డాక్టర్ రాజేష్, మెడికల్ ఆఫీసర్ సుధీర్, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, 14వ వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్‌రాజు, వార్డు అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి, మండల అధ్యక్షురాలు జి.వి.రమణి, జేసీఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీష్, మురళీకృష్ణరెడ్డి, వసంతల అప్పారావు, డైరెక్టర్లు పాండవ శ్రీను, రాయుడు శ్రీను, పార్టీ నాయకులు పైడి రమణ, బొడ్డేటి కిరణ్, శేషు, శ్యామల, అంబటి శైలేష్, ఎం.సునీల్, కె.చిన్నా, హరి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, హెల్త్ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం లక్ష్యం.. ఆరోగ్యాంధ్రప్రదేశ్



పేషెంట్లకు కేస్ షీట్లు అందిస్తున్న కె.కె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్

కంచరపాలెం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల సమన్వయకర్తలు కె.కె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ జోన్–5 పరిధి కంచరపాలెం ఆర్పీ పేట యూపీహెచ్‌సీలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథులుగా వారు ప్రారంభించి పరిశీలించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కె.కె.రాజు కోరారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను వారు పరిశీలించారు. 896 మందికి పలు రకాల వైద్య పరీక్షలు చేసి కేస్ షీట్లు, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జోన్–5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, జేఏఎస్ నోడల్ ఆఫీసర్ ఎం.తులసీ, 55వ వార్డు కార్పొరేటర్ కె.వి.ఎన్.శశికళ, 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని, ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎ.సునీల్‌కుమార్, ఏపీడీలు పద్మావతి, చిరంజీవి, ఆర్పీపేట యూపీహెచ్‌సీ ప్రత్యేక వైద్యాధికారి సనపల రాజేంద్రకుమార్, ఇంజినీరింగ్ ఈఈ ప్రసన్నరెడ్డి, డీఈ ఏడుకొండలు, కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సీఐ ఎస్.సాయి, పార్టీ నాయకులు ఎర్నికుమార్, సర్వసిద్ధి సాయిలత, కాయిత రత్నాకర్, దుప్పలపూడి శ్రీను, యర్రంశెట్టి శ్రీను, నమ్మి శ్రీను, దాసరి శామ్యూల్, యలమంచిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

మోకాలు నొప్పికి మందులిచ్చారు



చాలా ఏళ్లుగా మోకాలు నొప్పులతో బాధపడుతున్నాను. నడిచే ఓపిక లేక ఎక్కడికీ వెళ్లలేదు. వైద్య శిబిరానికి రమ్మని ఏఎన్ఎం టోకెన్ ఇచ్చారు. డాక్టర్లు పరిశీలించి ఉచితంగా మందులు ఇచ్చారు. నాలాంటి వారికి ఇటువంటి వైద్య శిబిరాలు బాగా ఉపయోగపడతాయి.
– ఎం.డి.ఫాతిమా, చిన్నూరు

ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు



బీపీ, సుగర్‌తో చాలా కాలంగా బాధపడుతున్నాను. వైద్య శిబిరంలో బీపీ, సుగర్ టెస్టులు చేశారు. డాక్టర్లు చూసి ఉచితంగా మందులు ఇచ్చారు. ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా సేవలందించేలా ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టిన సీఎం జగన్‌కు రుణపడి ఉంటాను.
– అంగడి దుర్గ, జగ్గారావు బ్రిడ్జి, అక్కయ్యపాలెం

ఆరోగ్య సురక్ష.. ప్రయోజనకర కార్యక్రమం



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా బాగుంది. ఏఎన్ఎం, ఆశా ఇంటింటికి వెళ్లి బీపీ, సుగర్ పరీక్షలు చేశారు. వైద్య శిబిరానికి నేను, నా భార్య శ్రీదేవి వచ్చాం. ఇద్దరికీ మోకాలు నొప్పులు ఉన్నాయి. డాక్టర్లు చూసి మందులు ఇచ్చారు. వైద్య శిబిరం నిర్వహణ బాగుంది.
– ఎస్.జోగారావు, విద్యుత్‌నగర్

జాబ్ మేళాకు విశేష స్పందన



అభ్యర్థులకు సూచనలిస్తున్న అధికారులు

కంచరపాలెం: స్థానిక జిల్లా ఉపాధి కార్యాలయం నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిదని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు సిహెచ్.సుబ్బిరెడ్డి(క్లరికల్), పి.శాంతి(టెక్నికల్) తెలిపారు. ఫ్యూజన్ టైల్స్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ ట్రెండ్స్, ఎక్స్‌ప్రెస్ బీస్, మార్వల్స్ పెట్ జోన్, యంగ్ ఇండియా, మ్యాక్స్ ఫ్యాషన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల్లో 325 ఉద్యోగాల భర్తీకి జరిగిన ఇంటర్వ్యూల్లో 260 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 54 మంది ఎంపికైనట్లు సంస్థ ప్రతినిధులు చెప్పారు. వారికి సుబ్బిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ముందుగా అభ్యర్థులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంతో కృషి చేస్తోందన్నారు. నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు పోటీలు



పరుగు పందెంలో పాల్గొన్న బాలికలు

మురళీనగర్: వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు ఆళ్వార్‌దాస్ 94వ జయంతి సందర్భంగా వాకర్స్ డిస్ట్రిక్ట్–101 గవర్నర్ ఉప్పలపాటి శుభ ఆధ్వర్యంలో శుక్రవారం మాధవధార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. బాలబాలికలకు ప్రత్యేకంగా పరుగు పందెం నిర్వహించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మురళీనగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పల్లా చంద్రమౌళి, వనిత వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు వి.జయప్రభా శర్మ, వైభవ్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్.దుర్గాప్రసాద్, క్యాబినెట్ సెక్రటరీ సిహెచ్.జ్యోతి, ఓం వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎస్.అప్పారావు, హెచ్ఎం బ్రహ్మాజీ పాల్గొన్నారు.

బౌద్ధాలయాల అభివృద్ధికి చేయూత అవసరం



బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, సభ్యులను సత్కరిస్తున్న బౌద్ధాలయ సభ్యులు

కంచరపాలెం: రాష్ట్రంలోని బౌద్ధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం మరింత చేయూతనివ్వాలని భారత బుద్ధిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వై.హరిబాబు కోరారు. కంచరపాలెం అశోక్‌నగర్‌లోని బౌద్ధాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించి బుద్ధుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆంధ్ర బౌద్ధ సమాజం ప్రధాన కార్యదర్శి కె.రాజుగణేష్ నేతృత్వంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన బౌద్ధ సొసైటీ సభ్యులను కేంద్ర సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ విశాఖలోని బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. బౌద్ధ క్షేత్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు బౌద్ధ సమాజ సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అశోక్‌నగర్ బౌద్ధాలయంలో సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వేణుగోపాల్ గౌతమ్, ఫ్రెడ్డీ, సూరిబాబు, సిహెచ్.బాబూరావు, బౌద్ధ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

వాల్తేర్ డివిజన్‌లో ముగిసిన హిందీ పక్షోత్సవాలు



కొటేషన్ కార్డులను ఆవిష్కరిస్తున్న డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ తదితరులు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో ఇటీవల ప్రారంభమైన హిందీ పక్వాడా(పక్షోత్సవాలు) శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా దొండపర్తిలోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ అధ్యక్షతన ముగింపు వేడుకలు నిర్వహించారు. వాల్తేర్ డివిజన్ పరిధిలో 15 రోజులుగా ఉద్యోగులకు హిందీ వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. డివిజన్ పరిధిలో హిందీ భాషాభివృద్ధి కోసం పనిచేస్తున్న 30 మంది అధికారులు, 45 మంది ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో డీఆర్ఎం సత్కరించారు. ప్రముఖ వ్యక్తుల సిద్ధాంతాలతో కూడిన కొటేషన్ కార్డులను ఆయన ఆవిష్కరించారు.

రూ.20 లక్షలతో రోడ్లు, డ్రెయిన్లు



రెల్లి వీధిలో పనులు ప్రారంభిస్తున్న సమన్వయకర్త కె.కె.రాజు, కార్పొరేటర్ గోవింద్

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు 133 సచివాలయం పరిధి సీతంపేట రెల్లివీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ నిధులు రూ.20 లక్షలతో బీటీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు నిర్మించనున్నారు. కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య అతిథి నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జి.వి.రమణి, జేసీఎస్ మండల కన్వీనర్ మురళీకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు సానబోయిన సురేష్, భోగవిల్లి గోవింద్, హరికృష్ణ, అంబటి శైలేష్, ఎం.సునీల్, బొమ్మాళి రవి, బి.జయ, ఉప్పిలి అప్పన్న, యు.సన్నీ, జి.గౌరినాయుడు, బి.కొండలరావు, గ్రామ పెద్దలు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, ఆర్పీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

పలు రైళ్ల రీ షెడ్యూల్

తాటిచెట్లపాలెం: పెయిరింగ్ రైళ్ల ఆలస్యం కారణంగా శుక్రవారం పలు రైళ్లు రీ షెడ్యూల్ చేసినట్లు వాల్తేర్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా విశాఖపట్నానికి శనివారం చేరుకోవాల్సిన రైళ్లు అంతే ఆలస్యంగా రానున్నాయి.

- హౌరాలో శుక్రవారం ఉదయం 8.35 గంటలకు బయలుదేరాల్సిన హౌరా–సికింద్రాబాద్(12703) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 12.35 గంటలకు బయలుదేరింది.
- శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయంలో శుక్రవారం ఉదయం 7.55 గంటలకు బయలుదేరాల్సిన శ్రీ సత్యసాయిన ప్రశాంతి నిలయం–హౌరా (22832) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 4 గంటలకు బయలుదేరింది.
- పురూలియాలో శుక్రవారం ఉదయం 10 గంటలకు బయలుదేరాల్సిన పురూలియా–విల్లుపురం (22605) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరింది.
- హౌరాలో శుక్రవారం సాయంత్రం 4.15 గంటలకు బయలుదేరాల్సిన హౌరా–మైసూరు(22817) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మధ్యరాత్రి 12.30 గంటలకు బయలుదేరింది.
- పూరిలో శుక్రవారం మధ్యాహ్నం 3.15 గంటలకు బయలుదేరాల్సిన పూరి–యశ్వంత్‌పూర్ (22883) గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 5.45 గంటలకు బయలుదేరింది.
- పూరిలో శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరాల్సిన పూరి–అహ్మదాబాద్ (12843) ఎక్స్‌ప్రెస్ రాత్రి 9 గంటలకు బయలుదేరింది.

ప్రజా నాయకుడు సీఎం జగన్

- చంద్రబాబుకు భజన చేయడమే జనసేనాని పవన్ పని
- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు



జేసీఎస్ సమావేశంలో మాట్లాడుతున్న 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు

మద్దిపాలెం: రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, ఆయనను విమర్శించే స్థాయి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు లేదని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు అన్నారు. 51వ వార్డు మాధవధార మాధవ స్వామి కల్యాణ మండపంలో జేసీఎస్ (మండలం–5) 51, 53, 54 వార్డులకు సంబంధించి ఆయన ఆధ్వర్యంలో 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. అనంతరం కె.కె.రాజు మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఎందుకు అధికారంలోకి రావాలి అన్న విషయంపై ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లకు సూచించారు. నాలుగున్నరేళ్లుగా జగన్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాల్సిన అవసరం అందిరిపైనా ఉందని, పార్టీ శ్రేణులతోపాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మహిళా వలంటీర్లను విమర్శించిన నాడే పవన్ రాజకీయంగా నైతిక విలువలు కోల్పోయారన్నారు. సొంత అజెండా లేని ప్యాకేజీ స్టార్ పవన్ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు భజన చేయడం తప్ప ప్రజలకు చేసేదేమీ లేదన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అవ్వాలనే అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్, పార్టీ మండల అధ్యక్షుడు కటుమూరి సతీష్, స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజని, ఈశ్వరరావు, కార్పొరేటర్లు బర్కత్ అలీ, వావిలపల్లి ప్రసాద్, రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లి సుజాత, 53వ వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, మండల ఇన్‌చార్జ్‌లు పైడి కృష్ణారావు మాస్టరు, అమర్‌రెడ్డి, డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్, నూకరాజు, సీనియర్ నాయకులు చిరంజీవి, షేక్ బాజ్జీ, జ్ఞానేష్, అప్పారావు, రమణమ్మ, దమయంతి, రత్నం, లక్ష్మణ్, సుశీల, వరలక్ష్మి, జయ, ఝాన్సీ, రాము, శంకర్, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

రిమాండ్ ఖైదీ మృతిపై 12న విచారణ

మహారాణిపేట: రిమాండ్ ఖైదీ రొంపల్లి రామకృష్ణ మృతిపై ఈ నెల 12న ఉదయం 11 గంటలకు మెజిస్టీరియల్ విచారణ చేపడుతున్నట్లు భీమిలి ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డి తెలిపారు. కొత్తవలసకు చెందిన రాంపల్లి రామకృష్ణ రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నాడు. ఈ క్రమంలో అనారోగ్యానికి గురి కావడంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ ఏడాది సెప్టెంబర్ 13వ తేదీన ఆయన మృతి చెందాడు. దీనిపై మెజిస్టీరియల్ విచారణ చేపట్టాలని నిర్ణయించి.. భీమిలి ఆర్డీవోను విచారణాధికారిగా నియమించారు. ఈ నేపథ్యంలో భీమిలి ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు ఉదయం 11 గంటలకు విచారణ చేపడుతున్నామని.. రామకృష్ణ మరణం గురించి తెలిసిన వారు లిఖిత పూర్వకంగా సమాచారం ఇవ్వాలని ఆర్డీవో కోరారు.

రూ.12 లక్షల బంగారు ఆభరణాల చోరీ

- పీఎం పాలెం ఆర్‌హెచ్ కాలనీలో ఘటన



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పీఎంపాలెం: స్థానిక ఆర్‌హెచ్ కాలనీలో సుమారు రూ.12 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పీఎంపాలెం క్రైం ఇన్‌చార్జి సీఐ రమేష్ తెలిపిన వివరాలిలా.. ఆర్‌హెచ్ కాలనీలోని ఇంటి నంబర్ 7–23లో కె.ధనుంజయరావు తన భార్య స్వర్ణలత, కుమార్తెలతో కలిసి నివసిస్తున్నారు. అతని భార్య తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో గత శుక్రవారం నగరంలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. భార్యకు తోడుగా ఆస్పత్రిలోనే ఉన్నారు. కుమార్తెలు ఇంటిని కనిపెట్టుకుంటూ రాత్రి వేళల్లో సమీపంలోని బంధువుల ఇంటి వద్ద నిద్రపోతున్నారు. శుక్రవారం ఉదయం 11.30 గంటల సమయంలో ధనుంజయరావు ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించిన స్థానికులు.. కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలిపారు. వెంటనే వారు వెళ్లి చూడగా.. బెడ్‌రూమ్‌లోని నగలు భద్రపరిచిన బీరువా తెరిచి ఉంది. వస్తువులు, దుస్తులు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలోని బంగారు హారం, నెక్లెస్, నాలుగు గాజులు, చెవి కమ్మలు, ఎత్తు గొలుసులు, ఉంగరాలు, స్టెప్ గొలుసు, కాళ్ల పట్టీలు తదితర రూ.12 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు చోరీకి గురయినట్లు గుర్తించారు. చోరీ అయిన వాటిలో బంధువుల ఆభరణాలు ఉన్నట్లు బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న ఏడీసీపీ నాగన్న, క్రైం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్‌ను రప్పించారు. కుటుంబ సభ్యులను విచారించారు. బాధితుడు ధనుంజయరావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

విశాఖ–శ్రీకాకుళం రోడ్ సెక్షన్‌లో డీఆర్ఎం తనిఖీలు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ శుక్రవారం విశాఖపట్నం–శ్రీకాకుళం రోడ్ సెక్షన్‌లో విండో ట్రయలింగ్ తనిఖీలు నిర్వహించారు. సెక్షన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్, రైల్వేకాలనీ, పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. 3వ లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం దూసి రైల్వేస్టేషన్, దాని పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఏడీఆర్ఎం(ఇన్‌ఫ్రా) సుధీర్‌కుమార్ గుప్తా, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ జి.సునీల్‌కుమార్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి, సీనియర్ డివిజనల్ ఇంజినీర్(కో ఆర్డినేషన్) ఎ.కె.మహారాణా, సీనియర్ డివిజనల్ ఇంజినీర్(ఈస్ట్) ఎం.వి.రమణ, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ ఎం.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవుడికి సుప్రభాత సేవ నేడు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ నిర్వహిస్తారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేస్తారు. సాయంత్రం వైభవుడికి విశేష హారతులు సమర్పిస్తారు.